




# దిన పత్రిక తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 323 సోమవారం 18-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## రేవంత్.. ప్రజల్ని ఒప్పించి

# ప్రక్షాళన చెయ్

- అలాగైతే మూసీ ప్రాజెక్టుకు మేం శ్రమదానం చేస్తాం - పేదల ఇళ్లను కూల్చివేయడమే ఇందిరమ్మ రాజ్యమా?

- తీవ్ర మనోవేదనతో ఇప్పటికే 9 మంది మృతిచెందారు - కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,నవంబరు 17**

మూసీ పరీవాహక ప్రాంతాన్ని ప్రక్షాళన చేసే ముందు అక్కడ ఏళ్లుగా నివసిస్తున్న పేదలను ఒప్పించాలని, వారి అనుమతితో మూసీ సుందరీకరణ ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా మూసీ ప్రాజెక్టు చేపడితే బీజేపీ శ్రేణులమందరమూ శ్రమదానం చేస్తామన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లోని బస్తీల్లో సీఎం పాదయాత్ర చేయాలని, తాను కూడా పాదయాత్ర చేస్తానని చెప్పారు. బీజేపీ మూసీ నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి అంబర్‌పేట తులసీరాం నగర్‌లో బస చేసిన కిషన్‌రెడ్డి.. ఆదివారం ఉదయం అక్కడే అల్పాహారం చేసి బస్తీవాసులతో ముచ్చటించారు. ఎన్ని బుల్డోజర్లు వచ్చినా పేద ప్రజల ఇళ్లకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజలపైన రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించి ఇళ్లను కూల్చుతోందన్నారు. ఇండ్లు కూల్చుతామని సీఎం రేవంత్ ప్రకటించిన తర్వాత.. భయం, ఆవేదన కారణంగా 9 మంది గుండెపోటుతో మరణించారన్నారు. ఇళ్లను కూల్చడమే ఇందిరమ్మ రాజ్యామా అని నిలదీశారు.మూసీ సుందరీకరణ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.1.50 లక్షల కోట్ల నిధులు కావాలని, వాటిని ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుందని ప్రశ్నించారు. మూసీలో పెద్ద ఎత్తున పరిశ్రమల కాలుష్యం, అనేక కాలనీల డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నాయని, ముందు దానిని నివారించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చడం సరికాదన్నారు. మూసీ నిద్ర చేశామని, ఇక్కడ ఎటువంటి దుర్గంధం రావడం లేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఏ ఒక్కరు కూడా ఇక్కడున్న ఇల్లు ఖాళీ చేస్తామని చెప్పలేదని, మరోచోట తమకు ఇల్లు ఇవ్వాలని అడగలేదని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి కూలీ చేసుకుంటూ కష్టపడి కట్టుకున్న ఇండ్లను కూలగొడితే ఎక్కడికిపోవాలంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గతంలో కేసీఆర్ కూడా మూసీని కొబ్బరినీళ్లలా మారుస్తామని, ట్యాంక్‌బండ్ చుట్టూ ఆకాశ హర్మ్యాలు నిర్మిస్తామని చెప్పి గులాబీ గ్రాఫిక్స్ చూపించారని చివరికి ఫాంహౌసకు వెళ్లిపోయారని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ఇళ్లను కూల్చుతూ కొత్త పల్లవి ఎత్తుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా, మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం అన్నీ అమలు చేశామంటూ అబద్ధాలను ప్రచారం చేస్తోందన్నారు.

**భవిష్యత్తు ఉద్యమానికి సమాయత్తం: లక్ష్మణ్**

ముసారాంబాగ్ డివిజన్‌లోని శాలివాహననగర్ కాలనీలో శనివారం రాత్రి బస చేసిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్.. కోతికి కొబ్బరిచిప్ప దొరికినట్లుగా కాంగ్రెసకు అధికారం లభించిందన్నారు. ఎన్నికల ముందు మూసీ ప్రక్షాళన ప్రస్తావనే కాంగ్రెస్ చేయలేదని, అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్ల జేబులు నింపడంలో భాగంగానే మూసీ ప్రక్షాళన అంటున్నారని ఆరోపించారు. రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలను అమలుపరిచేలా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మెడలు వంచుతామని, అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఇది మొదటి విడత బస్తీ నిద్ర మాత్రమేని, రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి నిద్ర లేకుండా చేస్తామన్నారు.

**పేదలతో గోక్కున్నోడు బాగుపడలేదు**

ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని ఫణిగిరి కాలనీలో బస చేసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, పేదలతో గోక్కున్నోడు ఎవడూ బాగు పడలేదని మండిపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా, కనీసం ఇంట్లో ఉన్న వాటిని తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చడం రేవంత్‌రెడ్డి పాశవిక పాలనకు నిదర్శనమని దుయ్యబట్టారు. మూసీ పక్కన ఉన్న దేవాలయాలకు కూడ నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలువైన భూములు కాబట్టే చైతన్యపురి మూసీపరివాహక ప్రాంతం మీద రేవంత్‌రెడ్డి కన్నుపడిందన్నారు. పలువురు బాధితులు ఈ సందర్భంగా ఈటలతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇల్లు కూల్చేస్తారన్న ఆందోళనతో యాసిడ్ తాగానని రాము అనే ఆటోడ్రైవర్ బోరున విలపించారు. ఆరోగ్యం పూర్తిగా నయంకాక ఆటో నడపటం లేదని, ఇల్లు కూడా గడవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రూ.400 ఛార్జీలు పెట్టుకుని వరంగల్ పోయి ఓటు వేసి వచ్చానని, ఆ విశ్వాసంతోనైనా తమ ఇళ్లను కూలగొట్టకండి అని ఆయన ప్రాధేయపడ్డాడు. నరకం ఎక్కడో లేదు..రేవంత్‌రెడ్డి రూపంలో తెలంగాణ రాష్ట్రానికి పట్టిందని ఓ బాధిత మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆరుగ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ సోమవారం వర్క్‌షాప్ నిర్వహించనుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ఉదయం 11.30 గంటలకు బొంగులూరు గేట్ వద్ద ఉన్న వేద కన్వెన్షన్‌లో జరుగనుంది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్రలపై ఈ వర్క్‌షాపలో కార్యాచరణ రూపొందించనున్నట్లు పార్టీవర్గాలు తెలిపాయి.

## రాష్ట్రంలో టీఆర్ఎస్‌ను

# బ్యాన్ చేయాలి...

కేటీఆర్ అరెస్ట్ అంతా వల్లేక్కం

టిఆర్ఎస్ పార్టీ విధ్వంసకర పార్టీ

కేటీఆర్ కుటుంబానికి, రేవంత్ కుటుంబానికి వ్యాపార సంబంధాలు ఉన్నాయి

రాష్ట్రంలో ఆర్కే ప్రభుత్వం నడుస్తోంది.

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కేటీఆర్ అరెస్ట్ ఇక ఒల్లెక్కమే.... రెండు పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం అని హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సంగారెడ్డి లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ...టిఆర్ఎస్ విధ్వంసకర పార్టీ అన్నారు.. మరొక్కసారి మైండ్ డైవర్ట్ చేస్తూ.. ప్రజల ధన మాన ప్రాణాలతో చెలగాటం ఆడుతూ.. రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాయని అన్నారు.



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ నవంబర్ 17:**

సాక్షాత్తు కలెక్టర్ పై దాడి చేసింది కేటీఆర్ అని నిరూపణ అయిందన్నారు..కాని అరెస్టులు నోటీసులు ఏవి లేవని అన్నారు, తెలంగాణ యాస భాషలో ఆయన తనదైన శైలిలో బిఆర్ ఎస్ వైఖరిని ఎండగట్టారు, నిప్పులు చెరుగుతూ హాస్యం పండిస్తూ ఇలా....! ఐపాయె, ఢిల్లీలో కాంగ్రెస్ హై కమాండ్ ను కలిసే, ఏం జరగాలనో అది జరిగింది అన్నారు కేల్ గతం దుకాణం బంద్.. అన్నా కెసిఆర్ అనేటోడు ఫామ్ హౌస్ లో ఉట్టిగనే పంటడా అన్న.. అరెస్టులు అన్ని ఒల్లెక్కమే.. కేటీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డికి కుటుంబానికి వ్యాపార సంబంధాలను లేవని నిరూపిస్తే నేను రాజకీయ జీవితానికి స్వస్తి పలుకుతాను. మీరు ఈ ప్రామిస్ కు నిలబడతారా. అని ప్రశ్నించారు. మూసి ప్రక్షాళనకు మేము ఎప్పుడు వ్యతిరేక కాదు అన్నారు.. మా డిమాండ్ అంతా ఒక్కటే. పేద ప్రజల ఇండ్లు కూల్చవద్దు.. మూసీ నది కోసం సంక్షేనైనా లక్షన్నరకోట్లను దంచుకోకండి, సంపుకోకండి అన్నారు. రాష్ట్రంలో ఆర్కే ప్రభుత్వం నడుస్తోంది అన్నారు.. టిఆర్ఎస్ కాంగ్రెస్ కలిసి ఆడుతున్న పెద్ద డ్రామా అన్నారు.

## ఝార్ఖండ్ సంపదపై

# బీజేపీ కన్ను: భట్టి



**హైదరాబాద్, నవంబరు 17:** ఝార్ఖండ్ ప్రజలపై బీజేపీకి ప్రేమ లేదని, ఇక్కడి అపార ఖనిజ సంపదపైన ఆ పార్టీ కన్నేసిందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖనిజ సంపదను అంబానీ, అదానీలకు అప్పగించేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఝూర?ండ్ ఎన్నికల పరిశీలకులుగా ఉన్న భట్టి.. ఆదివారం బోకారో నియోజకవర్గంలో ఇండియా కూటమి తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే తరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.జనాభా నిష్పత్తి ప్రకారం దేశ సంపద, వనరుల పంపిణీ జరగాలని రాహుల్ చెబుతున్నారని, ఇదే నినాదంతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఝూర?ండ్‌లోనూ ఇండియా కూటమి గెలిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామన్నారు. తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తుందని తెలిపారు.

# ర్యాగింగ్‌ను ఉపేక్షించొద్దు

**ఖమ్మంలో మెడికోకు గుండు కొట్టించడంపై మంత్రి దామోదర ఆగ్రహం**

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**కళాశాలలో ఏసీపీ విచారణ.. కేసు నమోదు**




**హైదరాబాద్, నవంబరు 17:** ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని ర్యాగింగ్ చేసి గుండు కొట్టించిన ఘటనపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విచారణ జరిపి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అన్ని కళాశాలల్లో ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని, పోలీస్ శాఖ సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. ర్యాగింగ్ ప్రభావం విద్యార్థులపై పడకుండా చూడాలన్నారు. జూనియర్లతో సీనియర్ విద్యార్థులు స్నేహంగా ఉండాలని, ర్యాగింగ్ పేరిట భయాందోళనలకు గురి చేయొద్దని హితువు పలికారు. కాగా, ఖమ్మం మెడికల్ కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థికి ఈ నెల 12న యాంటీ ర్యాగింగ్ మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రెహ్మాన్ గుండు గీయించాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అంశాన్ని 'ఆంధ్రజ్యోతి' ఆదివారం ప్రచురించింది. దీంతో మంత్రి దామోదర స్పందించారు. కాగా, బాధిత విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. ర్యాగింగ్ నిరోధానికి సంబంధించిన సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావును సీపీ వివరాలు అడిగినట్లు, తక్షణమే ఫిర్యాదు చేయాలని కోరారని తెలిసింది. మరోవైపు ఏసీపీ రమణ మూర్తి, ఖమ్మం వన్‌టౌన్ పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించారు. రాష్ట్ర వైద్య విద్య ఉన్నతాధికారులు కూడా తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పూర్తి నివేదిక అందించాలని ఆదేశించారు. మరోవైపు వైద్య కళాశాల పురుషుల వసతిగృహం ఎదుట ఆదివారం ఏఐఎసఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## ఆప్‌ను వీడిన రవాణా

# మంత్రి కైలాష్ గెహ్లాత్

**ఎన్నికల వేళ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ**



**న్యూఢిల్లీ, నవంబరు17:** ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రవాణా శాఖ మంత్రి కైలాష్ గెహ్లాత్ తన మంత్రి పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అతిత్వరలో ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో గెహ్లాత్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. రాజీనామాకు ఆయన చెప్పిన కారణాలు కలకలం రేపాయి. ఓ పక్క ఆమ్ ఆద్మీ(సామాన్యుడు) సంక్షేమమే లక్ష్యమంటూ మరోపక్క 45 కోట్ల రూపాయల ఖర్చుతో సీఎం అధికారిక నివాసాన్ని శీశ్‌మహల్ తరహాలో పునర్‌నిర్మించారని ఆయన విమర్శించారు. యమునా నది శుద్ధిని గాలికి వదిలేశారని గెహ్లాత్ ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు సేవ చేసేందుకు ఏర్పాటు చేసిన ఆప్ తన లక్ష్యానికి దూరంగా జరిగిపోయిందని, తానిక పార్టీతలో కొనసాగలేక రాజీనామా చేస్తున్నట్లు లేఖలో రాశారు. కైలాష్ గెహ్లాత్ రాజీనామా బీజేపీ కుట్ర ఫలితమేనని ఆప్ ఆరోపించింది. గెహ్లాత్‌పై ఐటీ, ఈడీ వంటి సంస్థలను ఉసిగొల్పి దాడులు చేయించిందని, మరో మార్గంలేక ఆయన బీజేపీలో చేరబోతున్నారని ఆరోపణలు చేసింది. కైలాష్ గెహ్లాత్ బీజేపీలో చేరతారని జోరుగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఢిల్లీ బీజే పీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝూ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. కేజ్రీవాల్ విధానాలు నచ్చి ఆప్‌లో చేరుతున్నట్లు ఝూ చెప్పారు.

# గ్రూప్-3 పరీక్షకు 50హాజరు

**హైదరాబాద్‌లో 41 మంది హాజరు**

**ఆలస్యంగా వచ్చినవారికి నో ఎంట్రీ**

**హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించింది. మొదటి పేపర్‌కు 51%, రెండో పేపర్‌కు 50 శాతం మంది హాజరైనట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు. మొదటి పేపర్‌కు 2.73 లక్షల మంది, రెండో పేపర్‌కు 2.72 లక్షల మంది హాజరైనట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 64.5%, హైదరాబాద్‌లో అత్యల్పంగా 41% మంది హాజరైనట్లు ఆయన తెలిపారు.

**ఆలస్యం... అనుమతి నిరాకరణ**

రంగారెడ్డి జిల్లా శేరిగూడలోని శ్రీదత్త ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రానికి నలుగురు అభ్యర్థులు 9.30 తర్వాత చేరుకున్నారు. అధికారులు అనుమతించకపోవడంతో అభ్యర్థులు నిరాశగా వెనుదిరిగారు. వికారాబాద్ జిల్లాలో ఆలస్యంగా వచ్చిన 65 మంది పరీక్ష రాసే అవకాశం కోల్పోయారు. మేడ్చల్ జిల్లాలోని ఎన్ఎసఆర్ జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు తాము ఎడిట్ ఆప్షన్‌లో పెట్టుకున్న విధంగా పేపర్లు ఇవ్వాలని కోరడంతో కాసేపు గందరగోళం ఏర్పడింది. జేఎన్టీయూ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్దకు ఓ యువతి పరిగెత్తుకుంటూ వచ్చే క్రమంలో స్పృహ తప్పే పరిస్థితికి చేరింది. అక్కడే విధులు నిర్వరిస్తున్న ఎస్‌బీ ఏఎస్సై వెంకట్రాములు గమనించి, ఆమెను జాగ్రత్తగా లోనికి తీసుకెళ్లారు. మహిళా కానిస్టేబుళ్లు ఆమెకు నీరు తాగించి, తేరుకున్నాక పరీక్ష కేంద్రంలోకి పంపించారు. ఒక పరీక్ష కేంద్రానికి బదులు మరో పరీక్ష కేంద్రానికి వచ్చిన యువతిని ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ తన వాహనంపై తీసుకెళ్లి వదిలిపెట్టారు. నారాయణపేట జిల్లా మక్తల్‌కు చెందిన భార్యాభర్తలు గ్రూప్-3 పరీక్ష రాయాల్సి ఉండగా, భార్యకు అనుమతి నిరాకరించగా, ఐదు నిముషాలు ఆలస్యంగా వెళ్లిన భర్తను లోపలికి అనుమతించారు. విజయ్‌కుమార్ తన భార్య దీపికను నర్సిరెడ్డి డిగ్రీ కళాశాల కేంద్రం వద్ద 9.30కు వదిలిపెట్టి కిలోమీటరు దూరంలో తనకు కేటాయించిన కేంద్రానికి వెళ్లాడు. అప్పటికే 9.30 దాటినా, అధికారులు ఆయనను అనుమతించారు.

# బహుజన చైతన్యంతో రాజ్యాధికారం చేపట్టాలి

## ఐఎల్‌పిఎ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాయిని నరేందర్

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ నవంబర్ 17 :**
తరతరాలుగా దోపీడికి గురవుతున్న బహుజన వర్గాలు చైతన్యం చెంది బహుజన రాజ్య స్థాపన చెందిన నాడే దేశంలోని 90 శాతం ప్రజలు విముక్తి చెందుతారని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాయిని నరేందర్ అన్నారు. జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో రెవెల్లి రవీందర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన బాంసెఫ్ కేడర్ క్యాంప్ కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.




స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగానున్న బి.సి సమాజానికి అన్ని రంగాల్లో అన్యాయం చేస్తున్నారని, ఉద్దేశపూర్వకం గానే బి.సి జనగణన చేయకుండా రాజకీయ పార్టీలు బి.సి లకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్, బి.పి మండల్ కమీషన్ ల నివేదికను అమలు పరచకుండా, జనగణన చేయకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. బి.సి ల సమస్య దేశ వ్యాప్త సమస్య అని, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి కుల జనగణన చేపించి సకల సామాజిక రంగాల్లో, చట్టసభల్లో బి.సి వాటా సాధించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు దయ్య రాజారామ్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్, పెరియార్, కాన్షీరాం లాంటి మహనీయులు చూపిన మార్గంలో ప్రజలు చైతన్యం చెందాలని, శత్రువును, మిత్రువును గుర్తించి ముందుకు సాగాలని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు ఆయుధంతో రాజ్యాధికార చేపట్టాలని అందుకోసం విద్యార్థి, యువత గ్రామ గ్రామాన ఓటు చైతన్యం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ నాయకులు దయ్య రాజారామ్, తుల రాజేందర్, భారతీయ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు దయ్య రఘువీర్, నవయాన్ బుద్ధిస్టు సొసైటీ మెట్టుపల్లి అధ్యక్షులు నీరటి నరేందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ముప్పారపు రవీందర్, మునుగూరి అజయ్, వివిధ సంఘాల నాయకులు కారం బూమేష్, విద్యార్థులు కుసుమ రాకేష్, మాల్వే ఉదయ్ కుమార్, వరికుప్పల సంతోష్, జగన్నాథం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇల్లందు సింగరేణిఏరియా హస్పిటల్ తనిఖీ కి వచ్చిన సిఎంఓను కలిసిన

# ఎఐటియుసి ప్రతినిధి బృందం..

## హైదరాబాద్ బాద్ లో రాసిన మందులు ఇల్లందులో అందుబాటులో ఉంచాలి

**తొలి సమయం ఇల్లందు నవంబర్17:**
ఇల్లందు ఏరియా సింగరేణి ప్రధాన వైద్య శాలను ఆదివారం ఉదయం కొత్తగూడెం ప్రధాన వైద్య అధికారిని సిఎంఓ సుజాత తనిఖీ నిర్వహించారు విషయం తెలుసుకున్న ఎఐటియుసి గుర్తింపు సంఘం ప్రతినిధి బృందం సిఎంఓ మర్యాద పూర్వకంగా కలిసినారు ఈసందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య మాట్లాడుతూ.. సిఎంఓకు అనేక సమస్యలు తెలిపారు. ప్రధానంగా ఇల్లందు ఏరియా కార్మికులు పిఎంఈ కొసం ఇల్లందు వైద్యశాలకు వస్తే అందరిని ఈసీజీ సరిగా రాలేదని మరి అనెక కారణాలు చూపించి కొత్తగూడెంకు రిఫర్ చేసె విధానాన్ని మానుకోవాలని అన్నారు కార్మికులు హృదయ రొగ సమస్యలపై హైదరాబాద్ రిఫర్ చెస్తున్నారు కాని హైదరాబాద్ డాక్టర్లు రాసీన ట్యాబ్లేట్స్ ఇల్లందులొ లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు హైదరాబాద్ డాక్టర్లు రాసిన ట్యాబ్లేట్స్ ఇల్లందులొ అందుబాటులో ఉంచాలని, మరియు ఇల్లందు హస్పిటల్ లొ స్పెషలిస్ట్ డాక్టర్లు నియమించాలని అన్నారు ఆఫీస్ సిబ్బందిని పెంచాలని, నాన్యమైన మందులు ఇవ్వాలని, అన్నారు



స్టాఫ్ నర్సుల కొరత ఉంది కనుక ఇంకా కొంతమందిని స్టాఫ్ నర్సులను నియమించాలని,అన్నారు వార్డు బాయ్ లను ఏర్పాటు చేయాలని అన్నారు హస్పిటల్ లొ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పలుడిమాండ్లను సిఎంఓ గదృష్టికి తీసుకెల్లగా వారు సానుకూలంగా స్పందించి త్వరగతిన పూర్తి చేస్తామని హామీఇచ్చారు అన్నారు ఈకార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,జేకెఓసి ఫిట్ కార్యదర్శి సంజీవ చారి, బొల్లేద్దుల శ్రీనివాస్, తురాయి సతీష్ కుమార్, ఆర్ పైడి రాజు, ప్రతాప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# వర్గ రహిత సమాజ నిర్మాణమే

**- సకల సమస్యలకు పరిష్కారం :నేదునూరి జ్యోతి**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఉస్తేల సృజన రాష్ట్ర అధ్యక్షురాలు**

**తొలి సమయం వరంగల్ నవంబర్ 17:**
సమాజంలో నేడు ప్రజాస్వామ్యం పేరుతో ధనస్వామ్య పెట్టుబడి దారీ వ్యవస్థ కొనసాగుతున్న దశను వర్గ పోరాటాల ద్వారా నిర్మూలించి మానవీయ సమాజాన్ని నిర్మించుకోవడానికి వర్గ పోరాటాలు తీవ్రతరం కావాలని నేదునూరి జ్యోతి పుస్తెల సృజన పిలుపునిచ్చారు.. కామారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమఖ్య కౌన్సిల్ సమావేశం. మంద రాజమణి అధ్యక్షతన జరిగిన సమావేశములో భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు నేదునూరి జ్యోతి పుస్తెల సృజనలు హాజరై మాట్లాడుతూ.. పాలకవర్గాలు ప్రాంతాల తెగల కులాల వ్యక్తుల మధ్య అసమాన తలను సృష్టిస్తూ ప్రజల మధ్య ఐక్యతను విచ్చిన్నం చేస్తూ విద్వేషాలను రెచ్చగొడుతూ సమస్త ప్రజల శ్రమ శక్తిని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు.. వర్గ కుల సమాజాన్ని నిర్మూలించి వర్గ రహిత సమాజం ఏర్పాటుకు వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాటాలు ఐక్య ఉద్యమాలు నిర్మించాల్సిన ఆవశ్యకత ఆసన్నమైందన్నారు మహిళా సమస్యలు పెట్టుబడిదారీ వ్యవస్థలో అసమానతలు పీడనా దోపిడీ ఆధిపత్యం అధికార పెత్తనం వర్గ పోరాటాల తోటే అంతమవుతుందని అప్పుడే




మహిళా సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు, అన్నారు,సమాన పనికి సమాన వేతనం స్త్రీ పురుష సమానత్వం కొరకు మహిళా సమఖ్య నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు, హైదరాబాదులో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 23 24 తేదీలలో జరుగుతున్నాయని అన్నారు ఢిల్లీలో భారతజాతీయ మహిళా సమఖ్య మహాసభలు జరగబోతున్నాయని, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సీపీఐ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు కారణమైన మద్యాన్ని అరికట్టాలని, గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోంది అని వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాలరాజు , మౌలాంభి, అంబటి. లక్ష్మి గంగమని, సుజాత, లక్ష్మి, మంద స్వరూప, దొకి లక్ష్మి, మెదర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానం

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17 :**




విద్యార్థి దశలోనే విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేందుకు ఒక్కటైనా ఇద్దరు స్నేహితులు ఇప్పుడు అందులో ఒకరు కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులై మొట్టమొదటిసారిగా వరంగల్ నగరానికి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ ను చిన్ననాటి స్నేహితుడు మొగుళ్ళపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్..కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు మర్యాదపూర్వకంగా కలిసి..శాలువాతో ఘనంగా సత్కరించి.. స్నేహితుడు మహేష్ కుమార్ గౌడ్ తో తన చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్..పోలినేని లింగారావుల మధ్య ఆత్మీయ సంభాషణ జరిగింది.

### దొమ్మాటి వారి వివాహ వేడుకల్లో వధూవరులను

## ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17 :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పర్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మాటి శ్రీలత-ఓదేలు ప్రథమ పుత్రిక స్రవంతి-ఉదయ్ భాస్కర్ ల వివాహ వేడుకలు మండల కేంద్రంలోని అమ్మ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ లు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మూడుముళ్ల బంధంతో ఏకమైన ఈ జంట పిల్లాపాపలతో..నిండు నూరేళ్లు, కలకాలం సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనిఈసందర్భంగావారు ఆకాంక్షించారు.

## కార్మిక పక్షపాతి లక్ష్మణ్ సింగ్ కు సీపీఎం నివాళి

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 17**



స్థానిక సుందరయ్య నగర్ లో సీపీఎం పార్టీ పూర్వ డివిజన్ ఆఫీసు కార్యదర్శిగా పనిచేసీ హైదారాబాద్ లో రైలు ప్రమాదం లో మరణించిన లక్ష్మణ్ సింగ్ 13వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం సీపీఎం పార్టీ సభ్యులు కార్యకర్తలు పనిచేయాలని అన్నారు కార్మిక కర్షక మైత్రి తో సమాజ మార్పు తేవాలని దానికోసం పని చేసిన లక్ష్మణ్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. డిసెంబర్ 20,21 తేదీలలో సీపీఎం జిల్లా తృతీయ మహాసభలు ఇల్లందు గడ్డపై జరుగుతున్న నేపథ్యంలో వాటి జయప్రదం చేయాలనీ అన్నారు.పార్టీ శ్రేణులు శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, జైబున్నిస, కోడెమ్ బోస్, విజయ్ మోహన్ సింగ్, అబ్బాస్, సోమ సుజాతా కృష్ణ, బోయిన రాజ శేఖర్,వజ్జా సురేష్ పాల్గొన్నారు.

### ఈనెల 19న హనుమకొండలో జరిగే మహిళా

## ఆశీర్వాద సభను జయప్రదం చేయండి

**కురవి మండల కాంగ్రెస్ కమిటీ**



**తొలి సమయం కురవి నవంబర్ 17:**
ఈ నెల 19వ తారీకు హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగే మహిళా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని.. కురవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వీరభద్ర గౌడ్ ప్రకటనలో పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారంగా, సీఎం రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న ఈ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుండి బూత్ కు పదిమంది చొప్పున తగ్గకుండా తరలివచ్చి ఈ సభను సక్సెస్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గౌడ్ మహబూబాబాద్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ పిఎసిఎస్ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, కురవి దేవస్థాన చైర్మన్, నూకల వేణుగోపాల్ రెడ్డి ఓ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ బండి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి బాదావత్ రాము నాయక్ మాజీ జెడ్పిటిసి బాలగాని శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు అవిరే మోహన్ రావు మండల ప్రధాన కార్యదర్శి అంబటి వెంకటనారాయణ, కిసాన్ సెల్లు అధ్యక్షులు మాలోత్ లింగయ్య నాయక్ మాజీ ఎంపీటీసీ సక్రు నాయక్ ఆలయ ధర్మకర్త, పత్తి వెంకన్న సింగిల్ విండో చైర్మన్ ఇతరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో

## కార్తీకమాసం వనభోజనాలు

**చిన్నారుల ఆటపాటల సందడితో వనంలో వెల్లువిరిసిన ఆనందం**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 17:**
ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రొంపేడు సమీపంలో గల మామిడి తోటలో ఏర్పాటుచేసిన కార్తీకమాసం వనభోజనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు సత్యనారాయణ స్వామీ వ్రతాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్యవైశ్యులందరూఈ యొక్క వనభోజనా కార్యక్రమాన్ని ఎంతో సంతోషంగా జరుపుకుంటున్నామని అన్నారు. అంతేకాకుండా చిన్నారులచే నృత్యాలు, పాటల పోటీలు, మహిళల చేత వివిధ రకాల ఆటలు పోటీలు ఈ కార్యక్రమంలో నిర్వహించారు లక్కీ డ్రా, సినీ తంబోలా, వివిధ రకాల ఆటలు పోటీలను ఏర్పాటుచేసి వివిధ రకాల బహుమతులను విజేతలకు అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, నరేంద్రుల అను, గందె సురేష్, కండె రమేష్, మెడ రాకేష్, రామిడి శంకర్, గౌరిశెట్టి పురుషోత్తం, తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు.



# 24 న యాదవ వన సమారాధన ను జయప్రదం చేయండి

**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



**తొలి సమయం ఇల్లెందు నవంబర్ 17:**
ఈనెల 24 ఆదివారం నాడు యాదవుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు నిచ్చారు . రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు యాదవ వనభోజనాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం లో జరుపుకుంటున్న విదంగా ఈ సంవత్సరం కూడా యాదవ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 24 , ఆదివారం నాడు జరుగుతుందని , యుగయుగాల నుండి వనభోజనాల కార్యక్రమం యాదవుల చేత ప్రారంభించబ డిందని అన్నారు. ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా , ఎంతమంది అడ్డంకులు చెప్పినప్పటికీ ఈ కార్యక్రమం సజావుగా సాగుతుందని అన్నారు రాజకీయాల కతీతంగా ప్రాంతాల కతీతంగా ప్రతి యాదవులు తమ కుటుంబాలతో పాల్గొనాలని అన్నారు. ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, రమేష్ యాదవ్, లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు యాదవ్ , చిన్నం మల్లేష్ కురుమ , పగడాల మధు తదితరులు పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న , చేతుల నాగేశ్వరరావు, దుబాకుల వెంకటేశ్వర్లు, దుబాకుల శ్రీనివాస్ , బమ్మిడి శ్రీనివాస్, బండారు ప్రభాకర్, కన్నబోయిన రవి , బొంతల అశోక్ , మెండెం వెంకటేశ్వర్లు, నన్నే పోయిన పద్మ , బొల్లి కొండలు , తెల్లబోయిన రమణ, కాసు వెంకటేశ్వర్లు, కనకబండి విజయలక్ష్మి, బాతులు సుధాకర్, జోనబోయిన పాపయ్య, తోడేటి లింగరాజు, మెండెం శ్రీనివాస్, పగడాల మధు , మారుతి ఎట్టయ్య , బట్టు కోటేశ్వరరావు, పొదిలి సతీష్, సత్తి వెంకన్న, మారుతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ కాలుష్యంపై కొండంత నిర్లక్ష్యం



ఏటేటా ఢిల్లీ వాయుకాలుష్యంపై ఆందోళనలు, చర్చలు తప్ప పరిష్కారాలు మాత్రం చేయడం లేదు. ఎవరు దీనికికారణం. ఎవరు దీనిని నిరోధించాలన్న చర్చచేయడం లేదు. దేశరాజధాని పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కేంద్రం కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. శాశ్వత చర్యలకు దిగడం లేదు. పదేళ్లుగా బిజెపి అధికారంలో ఉన్నా పెద్దగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పెరుగుతున్న జనాభా,పట్టణీకరణ, ఉపాధి కోసం ఢిల్లీపై పడడం వంటి అనేక అంశాలు కూడా కారణం అవుతున్నాయి. ఢిల్లీలో వాయు కాలుష్యానికి మూలాలు బయట ఉన్నాయని నగర ప్రభుత్వం చెబుతోంది. ఆ బయటి మూలాలు ఏంటంటే పంట వ్యర్థాలను తగులబెట్టడం అన్నది తేల్చారు. ఏటా చలికాలం రాగానే ఢిల్లీ ప్రజలువాయుకాలుష్యం ప్రకటనలతో కలత చెందుతుంటారు. నగరంలో వాయు కాలుష్యం అత్యధిక స్థాయికి చేరే సమయమిదేనని తేలింది. ఈ భయంకర పరిస్థితులుకు కారణం ఏమిటి,కారకులు కారకులు ఎవరు అన్నది సకాలంలో గుర్తించి సమస్యను పరిష్కరించుకోవచ్చు. కానీ దీనిని నివారించే బదులు రాజకీయ నాయకులు పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్లనే కాలుష్యం వస్తుందన్న భావనలను ప్రచారం చేస్తున్నారు. ప్రతియేటా ఢిల్లీ కాలుష్యం గురించి చర్చించడం.. దీపావళి ముందు పటాసులను కాల్చకుండా అడ్డు కోవడం.. పంట వ్యర్థాలను తగుటబెట్టవద్దని కొన్ని సూచనలు చేయడంతో సరిపెట్టడంతో ఢిల్లీ కాలుష్యాన్ని అరికట్టలేక పోతున్నాం. మనచేతుల్లో ఉన్న పనిని కూడా చేయలేక పోతున్నాం. కారణం కేవలం చేతకానితనం తప్ప మరోటి కాదు. గత కొద్ది సంవత్సరాలుగా ఈ వాయు కాలుష్య సమస్యను రూపుమాపే కార్యాచరణ సాగడం లేదు.

దేశరాజధాని న్యూఢిల్లీ పరిస్థితే ఇలా ఉంటే ఇక మిగతా పట్టణాల సంగతి వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇది ప్రభుత్వాల నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యగా చూడాలి. వాయు కాలుష్యానికి వాస్తవ కారణాలు ఏమిటో గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టవలసిన చర్యలను ఆచరించడం లేదు. గత నాలుగైదేళ్లుగా అక్టోబర్,నవంబర్ మాసాల వార్తలను పరిశీలిస్తే ఇది అర్థం కాగలదు. వివిధ విభాగాల అధికారులు తప్పు తమది కాదని, ఇతరులదని తప్పించుకో జూస్తున్నారు. ఇలా చేస్తే తమపైకి నిదం రాకుండా చూసుకుంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలయాపన అన్నది ఏటా జరిగే తంతుగా మారింది. ఢిల్లీలో కాలుష్య నివారణకు సరైన పరిష్కారాలను అన్వేషించాలని రెండేళ్లక్రితమే ఆనాటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. ఢిల్లీ, ఇతర ఉత్తర భారత రాష్ట్రాల్లో రైతులు పంటల వ్యర్థాలను పొలాల్లోనే తగులబెట్టడం వల్ల వాయు కాలుష్యం పెరిగిపోతోందని, దీన్ని నివారించాలంటే పంట వ్యర్థాల కాల్చివేతపై పూర్తి నిషేధం విధించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఢిల్లీలో కాలుష్య నివారణకు పంటల వ్యర్థాల కాల్చివేతపై నిషేదం అత్యంత ప్రధానమైందని పలువురు పర్యావరణవేత్తలు కూడా పునరుద్ఘాటించారు. ఒక్క పంట వ్యర్థాలను కాల్చకుండా చూడడ మొక్కటే సమస్యకు పరిష్కారం కాదు. కాలుష్య నివారణకు వాస్తవ పరిష్కారాలను అన్వేషించాల్సి ఉంది. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వాలు శాస్త్రీయంగా,చిత్తశుద్ధితో ఆలోచిం చడం లేదు. 'ఢిల్లీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది' గతంలోనూ అప్పటి సిజెఐ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. నిజానికి కాలుష్యానికి కారకంగా ఉన్న సంస్థలూ వ్యవస్థలూ ఏవో మనకు స్పష్టంగా తెలుసు. ఏ రంగం ఎంతమేరకు ఈ వాయు కాలుష్యానికి కారణమవుతున్నదో కచ్చితమైన లెక్కలు ఉన్నాయి. అయితే ఈ రంగాలూ వాటి లెక్కలూ ఒక అధ్యయనానికీ, మరో అధ్యయనానికీ మారిపోతుంటాయి. ఏటేటా ఇదే తీరుగా ఉంది.

నిజానికి ఒక్క పంటల కాల్చివేత వల్లనే ఇంతగా కాలుష్యం వస్తుందని అనుకుంటే పొరపాటు. వాహన కాలుష్యం, ఫ్యాక్టరీలు, డీజిల్ జెనరేటర్లు, విద్యుత్కేంద్రాలు, గృహాలలో వంట కార్యకలాపాలు, రోడ్లపై దుమ్మూ ధూళీ, భవన నిర్మాణం జరుగుతున్న ప్రదేశాలు మొదలైనవి కూడా వాయు కాలుష్యానికి కారణం అవుతున్నాయి. వీటిపై ఎవరు కూడా గట్టిగా మాట్లాడడం లేదు. దుమ్మూ ధూళి కాలుష్య కారకం కాదుకానీ విషపూరిత మైనది. ఎందుకంటే కంబస్టన్ ఉద్గారాలతో అది మిళితమవుతుంది. ఏటా ఉద్గారాలను నివారించేందుకు చేపట్టిన చర్యలేమిటిని ప్రశ్నించుకుంటే సున్నా.. వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. గాలి విషపూరితమవుతుంది. అలాగే నగరం నుంచి తరలించిన పరిశ్రమల సంఖ్య తక్కువేమీ కాదు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101